**మరుసటి రోజు ఆఫీసుకి కొంచెం ముందుగానే వచ్చాను. మానసీ సమాద్దార్ ఖాళీ కుర్చీవైపు చూస్తే గుండె దడదడ కొట్టుకోవడం మొదలెట్టింది.**

పదిగంటలు దాటి పది నిమిషాలయింది. మానసి జాడలేదు. వ్యవహారం బెడిసికొట్టలేదు గదా! చిరాకెత్తి ఇవాళ ఆఫీసుకి రాకండా ఎగ్గొట్టేసిందా యేం? లేదూ, నేరుగా ఆఫీసు సూపరింటెండెంట్ తటినీ లాహిడీ దగ్గరికి పోయి రిపోర్టు చెయ్యడంలేదుకదా దేముడా! ఆవిడ మహా జబర్దస్తీ మనిషి.

పెద్దకథ

# సందేహసుఖం

— శంకర

మాపైన నిగ్రహానుగ్రహసమర్థత కలిగిన మా లేడీ ఆఫీసర్ తల్చుకుంటే మా పీకలు ఉత్తరించెయ్యగలదు. మా లేడీ సూపర్ తటినీ లాహిడీది బృహదాకారం. వ్యవహారంలో మహా నిష్ఠురం.

పదింబావు అయ్యేసరికి మానసీ సమాద్దార్ రావడం కనపడింది. మొదట నాకు కళ్ళు చీకట్లు కమ్మకొచ్చాయి తరవాత మెల్లిగా తట్టుకుని జాగ్రత్తగా చూశాను. ఆమె నల్ల పోల్కాడాట్ చీర ధరించలేదు చవకబారు నీలంరంగు నూలుచీర కట్టుకుంది.

అమ్మయ్య అనుకున్నాం. వరదా చరణ్‌కి ఒక పెద్ద బెంగ తీరిపోయింది. కానీ తీరా ఆమెవంక చూస్తే చాలా గంభీరంగా వుంది ముఖం. తలెత్తకండా పనిచేసుకుపోతోంది. ఒక్కసారి కాదు, ఒంటి కన్నుతోకూడా వరదాచరణ్ వైపు చూడలేదు.

వరదాచరణ్ నామీద రేగిపోయాడు ఇల్లా అసందిగ్ధంలో పడేసి ఊగిసలాడిస్తే ఎల్లాగ అన్నాడు. "దీని కంతటికీ నువ్వే కారణం. మెజెంటా చీర ఏదో ఇవాళ కట్టుకు రమ్మని రాయకూడదూ? ఊరికే మనిషిని వేపుకు తినడం కాకపోతే యేమిటంట?"

నే చెప్పాను: "అమ్మాయిల మనసు మహా డెలికేట్‌గా వుంటుంది. ఉడుదుంబుడుదుం అంటూ తొందరపడి పోకూడదు. అకారణ లోభం చూపించుకోరాదు. అమ్మాయిల మనసును క్రమంగా మెల్లిమెల్లిగా సిద్ధం చేసుకోవాలి అంతా పోలీసు ట్రాఫిక్ లైట్‌లమో స్తరనుకో. మొదట ఎర్ర దీపం అంటే - కదలకు. ముందడుగు వెయ్యకు నిలబడిపో అని అర్థం. ముందుకు అడుగు వేశావో, ఖతమ్ చచ్చావన్నమాటే. ఆ పైన పసుపుపచ్చరంగు అంటే రెడీగా వుండూ అని, అంతే కాని, ముందడుగు వెయ్యమని కాదు. ఆ తరువాత ఆకుపచ్చరంగు, అంటే ఇంక ఇంక ఇప్పుడు నిర్భయంగా అటూ, ఇటూ ఎడమా, కుడీ దృష్టి సారించుకుంటూ ముందుకుపో."

ఆ మరుసటి దినం పొద్దున మా ఆనందం పట్టశక్యం కాదు. మానసీ సమాద్దార్ నిజంగానే ఇవేళ మెజెంటా ఎరుపు చెరికాటన్ చీర కట్టుకొని వచ్చింది. జై బాబా తారక్‌నాథ్‌కీ జై! మా ఉత్సాహానికి కారణం తెలిసిందికాదు ప్రాణవల్లభ్‌కి. 'ఏమిటోయ్ అంత ఖుషీగా వున్నావ్. ఏం సంగతి?" అని అడిగాడు. వ్యవహారం టాప్ కాన్ఫిడెన్షియల్. పెదవి కదపడానికి వీల్లేదు.

**అనుమానించడంలో కూడా ఓ సుఖం వుంది. అది ఎంత వరకు? అదృష్టం తిరగబడనంతవరకూ—**

వరదాచరణ్‌కి అభినందనలు తెలిపాను. "ఇంకా చూస్తావేం? ఫస్ట్ రౌండ్‌లో విజయం సాధించేశావ్. ఇహమరి ముందడుగువేసెయ్ ఇవాళ ఇద్దరూ కలిసివెళ్ళండి. సాయంత్రం కబుర్లు చెప్పుకుంటూ."

వరద మళ్ళీ తప్పుపట్టాడు నన్ను. "చీరీగిరీ అంటూ వర్ణించి కేసు గంద్రగోళం చేసేశావ్" అన్నాడు. గ్రహించాను. వ్రాత పరీక్షలో నెగ్గాక వైవావోసీలో ఫెయిలయిపోతానని పిరికి పట్టుకుందతనికి. మానసీ సమాద్దార్‌కి వున్న ఇంకో సెట్ చీరా బ్లౌజుల రంగులూ అందాల సంగతి వర్ణించి చెప్పాను ఇతగాడు సూక్ష్మంగా అన్నీ చూస్తాడే- అని ఆమె మెచ్చుకోవాలీ అని. ఇలాటివే మరికొన్ని సూక్ష్మాలు చెప్పాను. అమ్మాయిల అంగసౌష్ఠవం గురించి ఎన్నడూ ఎత్తుకోకూడదు. అసభ్యం వెధవలనుకుంటారు. అందుచేత చీర బాగుంది. జడ పొడుగ్గా వుంది. లేకపోతే ఒత్తుగా వుంది. చేతి గాజులు అందంగ వున్నాయి, అని మెచ్చుకోవాలి.

దౌర్భాగ్యుడు తనై ఏమీ స్టడీ చెయ్యలేడు. సిగ్గూ బిడియం విడిచి అడిగేశాడు నన్ను. "జుట్టుని గురించి ఏమనాలి?"

విసుగెత్తిపోయింది. "వరదా! ప్రేమంటే థియేటర్ కాదోయ్. వెనకా తలనించి ప్రాంప్టర్ డైలాగులుఅందించడానికి. నీ అంతట నువ్వు మాట్లాడగలగాలి నీ పోర్షన్ నువ్వే చదువుకోవాలి."

మధ్యమధ్య పరధ్యానంలో పడిపోతున్నాడు. "మరైతే జుట్టు సంగతే మనాలంటావ్?" అన్నాడు మళ్ళీ.

"చెపుతాను. ఏ రోజుని చుట్ట చుట్టుకో కండావాలా జడ వేసుకు వస్తుందో అప్పుడు అది నల్లతాచు పాములా వుందని వర్ణించు. అదెప్పుడు కాటేస్తుందోనని భయంగా వుందీ అని చమత్కరించు."

"ఆ తరవాత?" బెంగ ముఖంతో డైలాగులు వల్లించడం మొదలెట్టాడు.

# అలసట చేత ఇంట్లో చదవ లేవా?



# గ్లూకోన్-డి ⓣ


ఇది మీరు నమ్మిన గ్లాక్సోజ్-డి యొక్క కొత్త పేరు

**ఆదనపు శక్తి కోసం—అలా అతనికి కావలసినప్పుడు**

సేద తీర్చడానికి. చల్లదనానికి శక్తినిచ్చే గ్లూకోన్-డి. గ్లాక్సో కంపెనీ నుంచి వచ్చిన విటమిన్-డి మరియు కాల్షియం ఫాస్ఫేటులతో బలపరచబడిన అసలైన గ్లూకోజ్ పౌడరు. దాన్ని ఏ పానీయంలోనైనా సరే కలపండి-పళ్లరసం, పాలు, టీ. కాఫీ. నీరు. లేకపోతే దేనితో కలపకుండా అలానే తీసుకోండి.

శక్తి అలా ఉరకలు వేస్తూవచ్చే అనుభూతిని పొందండి.

అందరికీ పరిచయమున్న అదే ఆకుపచ్చ ప్యాక్‌లో దొరుకుతుంది.






## గ్లూకోన్-డి ⓣ

నమ్మకంగా తిరిగి శక్తి నిచ్చే గ్లాక్సో వారి తయారీ

"ఆ తరవాత, సదవకాశం కోసం వేచి ఉండాలి, ఛాన్స్ దొరికేసరికి చెప్పేసెయ్యి. ప్రేమ విషయంలో నాకెలాటి అనుభవమూ లేదు. నా సర్వస్వం నీకు అర్పించుకుంటానూ, అని– 'మానసీ! నీ నోట ఒక్కమాట చాలు, అది వింటే స్వర్గం అందుకుంటాను. లేదూ అధఃపాతాళానికి పడిపోతాను–' అని తెలిసిందా?"


"లాస్ట్ సెన్టెన్స్‌కి అర్థం ఏమిటీ?" వెర్రి మొహం వేసుకుని అడిగాడు. "అంటే, మానసి చెప్పే ఆ ఒక్కమాటా యేమిటీ, అని."

"వరదా! సుత్తితో కొడితే తయారయేది కాదోయ్ ఈతముల్లు. అది ప్రేమ కోర్టులో గడుసు వకీలువేసే ఉచ్చులాంటి లీడింగ్ క్వశ్చన్. ఆ ప్రశ్నకి సమాధానంగా, నాయిక "వరదబాబూ, నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నానూ" అని చెప్పడం తప్ప, వేరే అవకాశం ఇవ్వని ప్రశ్న."

ఈ విషయం తన నోట్‌బుక్‌లోకి ఎక్కించేశాడు వరద. కాని, సాయంత్రం నాలుగు నాలుగున్నర అయేసరికి మళ్ళీ అందుకున్నాడు పాతపాట: "ప్రేమలోనే సుఖం వుందంటావా," అని.

"అక్షరాలా" అని భరోసా ఇచ్చాను. "స్పెషల్ సుఖం. ఎక్స్‌ట్రా మజా అందులో లేకపోతే, ఈ లోకంలో యావత్తూ ప్రేమలోపడిపోయి తహతహలాడిపోతారు. ఎందుకంటావ్ మరి?"

అయిదు గంటలు దాటి ఎనిమిది నిమిషాలయింది వరదా, మానసీ కలిసి. మా ఎస్ప్లనేడ్ ఆఫీసు నించి బయటపడ్డారు. మానసి వుండేది టాలీగంజ్‌లో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ రోడ్డులో. మన వాడుండేది హాతీబాగాన్ దగ్గర. ముందే అతనికి చెప్పి పెట్టాను– "గవర్నరుగారి బంగళాకి తూర్పువైపు రోడ్డమ్మటే నడవడం ఆరంభించండి. అమ్మాయి తొందర



సంక్రాంతి ముగ్గు

— పి. లత, తిరుపతి



మీరు నిత్యం ప్రేమించే సువాసన
లావణ్యా
బ్యూటీ టాల్కమ్ పౌడర్
Lavanya Talc
SUVARNA
HIRUSAH ENTERPRISES
KANCHIPURAM-631 501

మాతా స్టుడియోస్
MATHA STUDIOS
COLOUR LAB
Photographers & Dealers
ELURU ROAD • VIJAYAWADA-520 002 • PHONE: 75118
WE DELIVER YOUR COLOUR FILMS & PRINTS IN 24 HOURS
LABS ARE EQUIPED WITH LATEST FULLY AUTOMATIC MACHINES
PROMPT & QUALITY ARE OUR WATCHWORDS

ప్రతి హృదయములోను, ప్రతి సదనములో
సాహితీ జ్యోతులు వెలిగించు
"డీలక్స్" ప్రచురణలు

| మాదిరెడ్డి సులోచన | | గోపీచంద్ | |
|---|---|---|---|
| ఎంత ఘాటు ప్రేమయో | 12-50 | ప. ప. శాస్త్రి వీలునామా | 15-00 |
| బిందుపథం | 12-50 | యమపాశం | 12-50 |
| ఎదగని మనసులు | 10-00 | అసమర్థుని జీవయాత్ర | 10-00 |
| శ్రీమంతులు | 10-00 | **మల్లాది వెంకటకృష్ణమూర్తి** | |
| రవిచంద్ర | 10-00 | | |
| సుషుప్తి | 10-00 | స్రవంతి | 12-00 |
| **ఆర్. సంధ్యాదేవి** | | బలికోరిన వజ్రాలు | 10-00 |
| ప్రేమమకుటం | 15-00 | బ్రతుకు భయం | 8-00 |
| హరిచందనం | 15-00 | మిసెస్ పరాంకుశం | 8-00 |
| మువ్వలమురళి | 14-00 | పడమట సంధ్యారాగం | 10-00 |
| **కావలిపాటి విజయలక్ష్మి** | | **వాసిరెడ్డి సీతాదేవి** | |
| రత్నపరాజయం | 11-00 | రాబందులూ-రామచిలుకలూ | 10-00 |
| అగ్రహారం | 10-00 | అపరాజిత గొలుసు నవల | 11-00 |

డీలక్స్ పబ్లికేషన్స్
ఏలూరు రోడ్ * విజయవాడ-520 002



సం|కాంతి ముగ్గు

— శారదా జనార్థన్, హై|దాబాద్

పడుతోందీ అంటే, అక్కడినించి మేయో రోడ్ దగ్గర మలుపు తిరిగి పార్క్ స్ట్రీట్ చౌరంగీల జంక్షన్ దగ్గరకొచ్చి, అక్కడ ఆమెని బస్ ఎక్కించెయ్. ఫరవాలేదూ, అమ్మాయి కంగారుపట్లంలేదూ అంటే, రెడ్ రోడ్ కాజూవారినా ఎవెన్యూ పట్టుకుని ఎల్గిన్ రోడ్డు మలుపుదాకా నడిపోండి. |పేమ అనే రెడ్ బుక్‌లో ఇదే లాంగ్ మార్చ్ రూట్ "

మర్నాడు ఆఫీసులో చూస్తే మానసీ సమాద్దార్ ముఖం ధగధగ మెరిసిపోతోంది. వర్షాకాలం మొదటి జల్లుకి తడిసిన మొక్కలా కళకళలాడుతోంది. మరి మన వరదాచరణ్? యధాపూర్వం తథాపరం ఏమీ తేడా లేదు. ఇదివరకెలా వున్నాడో ఇవాళా అలాగే వున్నాడు జుట్టు చిందరవందరగా రేగిపోయే వుంది బొత్తాములు వూడిపోయి షర్టు నీరసంగా వేలాడిపోతూనే వుంది


ముందే అందుకుని నామీద ఎగిరాడు. పైనావోసీలో నేను చెప్పిన క్వొశ్చన్స్ ఏవీ రాలేదుట చాలాదూరం నడిచి నడిచి వెళ్ళాక మానసి అడిగిందట-"లీనాచౌధురి కూడా నాలాగే అతి సామాన్యమైన బట్టలు కట్టుకుంటుంది. సింపుల్‌గా వుంటుంది. మీ దృష్టిలో ఆమె ఎలా వుందంటారూ" అని.

"చచ్చాంరా దేవుడా ! మరి నువ్వేం జవాబు చెప్పావ్?"

"నీతో విషయం ఆలోచించడం కోసం కొంచెం టైమ్ గెయిన్ చెయ్యాలనే ఉద్దేశంతో నేనింకా ఆ విషయం ఆలోచించలేదూ, ఆలోచించి రేపు చెపుతానూ అన్నాను."

నయం ! ఇంకా నయం. ఏదో యింకా |పేమదేవత అతడిపక్షాన వుండబట్టి సరిపోయింది ! మానస పకపక నవ్వేసిందట.


# జలుబు వల్ల ఓ మంచి రోజును పాడవనివ్వకండి



## జలుబును పోగొట్టుకోవచ్చు


ముక్కు కారడం, ముక్కు దిబ్బడ, తలభారం, గొంతునొప్పి, గుండెలో కఫం చేరడం లాంటివన్నీ మీ మంచి రోజుల్ని పాడు చేస్తాయి. అయితే, ఈ లక్షణాలుగల జలుబునుంచి <u>ఉపశమనానికి</u> ఓ మార్గం <u>ఉంది</u>.

## జలుబు మందుతో వాటిని ఎదుర్కోండి

ఏ ఇతర జబ్బుకో చికిత్స చేసినట్టు జలుబుకి చికిత్సచేస్తే చాలదు. జలుబు లక్షణాలకు లోనైన అన్ని చోట్లా ఒకే మారుగా పనిచేసే |ప్రత్యేకమైన మందే వాడండి.

## కోల్డరిన్ కేవలం జలుబు కోసమే

మిమ్మల్ని ఇబ్బంది పెట్టే అన్ని జలుబు లక్షణాలనుంచి ఉపశమనం కలిగిస్తుంది కోల్డరిన్. దీనిలోని |ప్రత్యేకమైన ఔషధ పదార్థాలు జలుబు లక్షణాలుగల అన్నిచోట్లా కలిసికట్టుగా పనిచేస్తాయి. పైగా మీ శరీరంలో నిరోధక శక్తిని పెంచే విటమిన్ సి దీనిలో ఉంది. మీకు జలుబు చేస్తే, దానికి |ప్రత్యేకమైన జలుబు మందే వేసుకోవడం ఉత్తమం.







జలుబు కోసం ప్రత్యేకంగా తయారుచేయబడింది

CASBC-64-232 TL

# మల్లెపందిరి

## నా పేరు నీకెలా తెలుసు?

అలా వెడుతున్న ఒక తిమ్మన్నని ఒక సామాన్యుడు తిమ్మన్నా అని పలకరించాడు. తిమ్మన్నకి ఆశ్చర్యం కలిగింది- నా పేరు నీకెలా తెలుసు అన్నాడు. నీ మొహమే చెబుతోంది అన్నాడు సామాన్యుడు.

అడవిలో ఎక్కడో చెట్టుకింద కూచుంటే ఒక సజ్జనుడు దగ్గరకెళ్ళి మునికి నమస్కరించాడు. ముని కళ్ళు తెరిచాడు.

శౌచం కీదృక్? క్రోధ ఏష, క్షమా కా?
క్రోధః, సత్యం కిం? పునః క్రోధ ఏవ।
శాస్త్రజ్ఞానం కీదృశం? క్రోధ, ఇత్థం
విశ్వవ్యాపీ విశ్రుత స్తే ప్రవాదః॥

శుచిత్వమంటే ఏమిటి? అన్నాడు సజ్జనుడు. హుం అన్నాడు ముని కోపంగా.

క్షమ అంటే ఏమిటి? అంటే-మళ్ళీ హుం అన్నాడు ఇంకా కోపంగా.

సత్యమేమిటి? అంటే మరో ఉరుము ఉరిమాడు. 'శాస్త్ర జ్ఞానం అంటే' అనడిగితే ఒక్క అరుపు అరిచాడు. ఓహో దూర్వాసుడంటే తమరేకదూ అన్నాడు సజ్జనుడు.

—సౌభరి

వరద పాపం చమత్కరిస్తున్నాడనుకుందిట!

మానసి మళ్ళీ అడిగిందిట! "ఒక్క దెబ్బని అలా ఉత్తరం రాసే గుండెదిటవు మీకెలా వచ్చింది? నేనుగాని ఆ ఉత్తరం ఆఫీసు సూపర్ తటినీ లాహిడీకి అందచేస్తే యేమవుతుంది?" అని.

వరదా నీళ్ళు నమిలేశాట్ట. నా పేరు చెప్పేద్దాం అనుకున్నాట్ట ఓసారి. ఆ తరవాత బుర్ర గోక్కుని చెప్పాట్ట "మానసీ దేవీ! చెప్పుడు మాటలు విని అకార్యం చేస్తే ప్రాణంమీది కొస్తుందని యిప్పుడే గ్రహించాను" అని.

మానసి యింకా నవ్వేసిందిట. ఆహా! ఏం చమత్కారంగా మాట్లాడుతాడూ, ఈ అబ్బాయి అని సంతోషించింది-ట! తరవాత ముసిముసి నవ్వు నవ్వుతూ అడిగాను: "పోతే పోనియ్యిగానీ, గుండెలో పోటూ గీటూ అలాంటిదేం రాలేదుగదా!"

బెంగ మొహం పైకెత్తిచెప్పాడు: "నడుం పీకేస్తోందోయ్! అల్లా అంత దూరం నడవడం అలవాటులేదుగా! కొంపదీసి అదే పైకొచ్చి గుండెల్లో పోటుగా వచ్చేస్తుందా యేం?"

ఆఫీసులో ఒకసారి ఆమెకేసి చూశాను. ఆమెకి పనిమీదికి బుద్ధిపోడంలేదు. ఒక ఉత్తరం టైప్‌చేసింది. పార్టీపేరు కాస్తా తప్పు కొట్టేసింది. తీసికెళ్ళి వరదకి చూపించాను బెంగమూతి పెట్టుకుని. "తప్పెవరు చేశారో వాళ్ళకే చూపించు" అన్నాడు.

పొరపాటుకి క్షమాపణకోరింది మానసీ సమాదార్. ఆమెమామూలుకన్నా మరింత జాగ్రత్తగా అలంకారం చేసుకుని వచ్చిందివాళ. కళ్ళకి సన్నగా కాటుక కూడా పెట్టుకొచ్చింది.

ఇక్కడితో ఈ కథ ఆఖరైపోతే ఎంత బాగుండేది! మానసి పసుపు పూసిన ఇన్విటేషన్ కార్డులు చేత పట్టుకుని టేబిల్ టేబిల్ దగ్గరికీ వెళ్ళి. 'మీరు రాకపోతే ఊరుకోను సుమండీ! ఆఁ! చెడ్డ కోపం వచ్చేస్తుంది అని వార్నింగిస్తూ వుంటే. 'ఏవమ్మోయ్, మాకు ఒక్క పార్టీ చాలదు. నీ తరఫున ఒక పార్టీ, అతడి తరఫున ఒకటి- రెండు ఇవ్వాలి' అని ఆమెని డబాయిస్తే- ఎంత బాగుండును! కాని వరదాచరణ్‌కి ఆ అదృష్టం లేద, సుఖం లేదు.

అసలు కథ ఇక్కడే ఆరంభం. మర్నాడు వరదాచరణ్ తలెత్తకుండా పని చేసుకుపోతున్నాడు. ఆఫీసులో ముఖం గంభీరంగా వుంది. కళ్ళలో బెంగ గూడు కట్టుకుని ఉంది. ఏదో కొంప మునిగిందనుకున్నాను. నా సలహాలు పనిచెయ్యలేదల్లే వుంది. వరదాచరణ్ అసలు స్వరూపాన్ని పసిగట్టేసింది మానసి.

[ఇంకా వుంది]

తెలుగు అనువాదం :
సూరంపూడి సీతారామ్

## సంక్రాంతి గీతి

రంగ రంగా యంచు రమణీయతర
భంగి
పాడుచు హరిదాసు పరుగులెత్త
హరమహాదేవ శంకర సదాశివయంచు
జంగము దేవర శంఖమూద-
గంగిరెద్దులవాడు కమ్మని సన్నాయి
గీతితో చెవులకు ప్రీతిగూర్ప-
రంగు వల్వలు దాల్చి ప్రాంగ
ణమ్మున నిల్చి
బుడబుక్కలవాడు పొగడుచుండ-
పల్లెపల్లెలకును మరి పట్టణముల
వాడ వాడలకును తెలవారకుండ
క్రొత్త యందమ్ములను
చిమ్ముకొనుచు నదిగో!
వచ్చె సంక్రాంతి పర్వమ్ము
వైభవముగ.

-శనగన నరసింహస్వామి



చిత్రం: పి. పెంచలయ్య.